
# వీధి దీపం

ఆ వీధి మూల మీద కరెంటు స్తంభం ఉంది. దానికున్న బల్బు కేవలం అలంకారమే. ఎప్పుడూ వెలగదు.

అందుకే ఆ వీధి రాత్రిచీకటికి దగ్గర.

కరెంటుస్తంభానికి దగ్గరలో బాలయ్యగుడిసె ఉంది. అది గుడిసెకాదు. గోనె సంచులతో కప్పిన చిన్న గుడారం. ఒక్కరు సులభంగా అందులో ముడుచుకొని పడుకోవచ్చు. ఇద్దరికైతే ఇబ్బంది.

ఆ గుడారంముందు కూర్చుని పొద్దంతా బాలయ్య చెప్పులు కుడుతుంటాడు.



ఈ మధ్యే బాలయ్య సూరమ్మ మెడలో పసుపు తాడు కట్టాడు. ఆ గుడారంలో వారి కాపురం గుట్టుగా సాగుతోంది.

రాత్రుళ్ళు అక్కడ చీకటిగా ఉంచేనె వారి కాపురంలో వెలుగు.

సూరమ్మ కాపురానికి రాకముందు ఆ గుడారానికి ఆనుకుని కొందరు ముష్టివాళ్ళు రాత్రి పూట పడుకునే వారు. కాని సూరమ్మ కాపురానికి వచ్చాక బాలయ్య వాళ్ళను బతిమిలాడి మరో మూలకు పంపేశాడు. అక్కడ మూగే దోమల్ని బతిమిలాడి లాభం లేదుకనుక ఊరుకున్నాడు.

దగ్గర్లో ఓ రొచ్చు గుంట..... దాంట్లో పొర్లాడే పందులు..... ఆ రొచ్చును ఆపడం బాలయ్య తరం కాదు. అంచేత పందుల్ని అక్కణ్నుంచి పంపేసే ప్రయత్నంకూడా విరమించుకున్నాడు.

పందులు దొర్లే ఆ రొచ్చుగుంటను ఆనుకుని కాంపౌండ్ వాల్ ఉంది. ఆ కాంపౌండ్ లోపలి డాబా ఇంట్లో తాయారు ఉంటున్నది. ఆమే మొగుణ్ణి వొదిలేసిందో లేక మొగుడే ఆమెను వొదిలేశాడో తెలీదుకాని రాత్రుళ్ళు మగ పశువులు ఆ ఇంటికి వచ్చి పోతుంటాయి.

ఆ వీధిచీకటి వాటి రాకపోకలకెంతో అనుకూలంగా ఉంది. తయారు నడిపే బిజినెస్ మూడు పూవులు ఆరుకాయలుగా వర్ధిల్లుతున్నది.


## సదానంద శారద

అక్కణ్నుంచి ఆరవ ఇంట్లో ఎం.ఎల్.ఏ రామనాథం ఉన్నాడు. లాల్చీలు మార్చినట్టు పార్టీలు మారుస్తాడు. జనాన్ని తప్పుకొని తిరగడానికి ఆ వీధిచీకటిని వాడుకుంటున్నాడు.

ఆ తరువాత పది ఇండ్లు దాటితే రేషన్ షాప్ ఉంది. రాత్రుళ్ళు రేషన్ షాప్ అయినప్పటికీ లాభసాటి బిజినెస్ ఉంది. తన షాప్‌లోని బియ్యం, పంచదార బస్తాలను, కిరోసిన్‌ను వీధిచీకటిలో సునాయాసంగా కిరాణా షాపులకు తరలిస్తాడు. తరచుగా తన షాప్ ముందు నో స్టాక్ బోర్డ్ తగిలిస్తాడు.

ఎదురుగా కనిపించే గోదాం నాగిశెట్టిది. బియ్యంలో రాళ్ళనుంచి, కిరోసిన్‌లో నీళ్ళదాకా అన్ని రకాల కల్తీలు అక్కడ చకచకా జరిగిపోతుంటాయి. ధరలు పెంచదలచుకున్న సరుకుల్ని దాచేదికూడా అక్కడే! రహస్యంగా ఆ గోదాముకు లారీలు వచ్చిపోవడానికి వీధి చీకటి ఎంతో వీలుగా ఉంది.

ఆ పైన లక్షలాది రూపాయలు ఆస్తులున్నవేయి రూపాయల జీతం, ఆఫీసు ఉద్యోగి ఇల్లు ఉంది. కుంభకోణాలకు నిలయమైన కుంభకోణంగారి మేడ ఉంది.




పోలీసు నర్సయ్యకు ఇద్దరు భార్యలున్నారు. వాళ్ళ ఒంటిమీద అరకిలో బంగారం ఉంది. వాళ్ళు కూర్చో డానికి మెత్తని కుర్చీలున్నాయి. వాళ్ళు పడుకోడానికి ఎత్తయిన పరుపులున్నాయి. వాళ్లకు కోపంవస్తే ఉండ డానికి రెండు వేరువేరు డాబాలున్నాయి.

రాత్రి పూట పోలీసు నర్సయ్య గస్తీ తిరుగుతాడు. వెలగని వీధి దీపం కింద చీకట్లో నిల్చుంటాడు. నాగశెట్టి గోదాముకు వచ్చిపోయే వాహనాలను వీధి చివరగల గుడంబా బట్టీకి వచ్చిపోయే వాహనాలను అటకాయిస్తాడు. అప్పుడప్పుడు తాయారు బిజినెస్‌ను బెదిరిస్తాడు.

తన జేబును మామూళ్ళతో నింపుకుంటాడు. డాక్టర్ వరదాచారి గవర్నమెంట్ హాస్పటల్లో డాక్టర్ అక్కడి మందులు ఉచితంగా తన ప్రైవేట్ క్లినిక్‌కు దింపుకుంటాడు.

వీధి చీకటిని కోరుకునే వాళ్ళలో డాక్టర్ వరదా చారి ఉన్నాడు. వీధి దీపం వెలిగితే దాన్ని ఆర్పేవారిలో డాక్టర్ వరదాచారి ఉంటాడు!

ఆ వీధి రోడ్డు మున్నగా, అందంగా లేదు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఎన్ని సంవత్సరాలయిందో ఆ రోడ్డు మీద అన్ని గుంతలున్నాయి.

తాగిన వాళ్ళే కాదు.... తాగని వాళ్ళూ చీకట్లో ఆ గుంతల్లో కాలువేసి పడిపోతుంటారు. సైకిళ్ళ మీది మంచి పడుతుంటారు.

అలా పడిపోయే వాళ్ళను పేషంట్లుగా మార్చడానికి ఆ వీధినిండా రాళ్ళకేం కొదవలేదు.

అలాంటి పేషంట్లు డాక్టర్ వరదాచారి దగ్గరికి ఒక్కసారి వచ్చారంటే వారికి తెలియని జబ్బులెన్నో బయటపడతాయి. డబ్బులు వరదాచారి అకౌంట్లో జమ కావడానికి క్యూ కడతాయి.

అందుకే వీధిచీకటిని కోరుకునే వాళ్ళలో డాక్టర్ వరదాచారి కూడా ఉన్నాడు.

ఇంత చెప్పి జనాబ్ యం.కె.డి. గూర్చి చెప్పక పోతె బాగుండదు. జనాబ్ యం.కె.డి. ఆ వీధిచీకటిని మత కల్లోలాలు సృష్టించడానికి నేర్పుగా వాడుకుం టాడు.

మత కల్లోలాలు కావాలనుకునే నాయకులు యంకె డీనె సంప్రదిస్తారు. యంకెడి పూర్తి పేరు మహ్మద్ క్రిష్ణ డేవిడ్. మతసామరస్యం తన ఊపిరని, తన మీద ఎవరికీ అనుమానం రాకూడదని ఆ పేరు తగిలించు కున్నాడు. తెలిసినవాళ్ళు మాత్రం 'యం' ఇంటి పేరని కె.డి. అతని పేరని అనుకుంటారు.

హోటల్లో టిఫిన్లకోసం ఆర్డరిచ్చినట్లు మత కల్లోలా లకోసం, మర్డర్లకోసం యంకెడీకి ఆర్డరిస్తే చాలు. టక టకా వీధి చీకట్లో రేట్ల ప్రకారం ఆ పనులు చేయిస్తా డు.

అందుకే గబ్బిలాలకు చీకటంటె ఎంత ఇష్టమో యంకెడీకీ అంత ఇష్టం. నిజానికి యంకెడి గబ్బిలానికి తెల్ల దుస్తులు వేసినట్లుంటాడు.

***** ****** *****

ఉన్నట్టుండి..... ఏ చైతన్యం ఊపేసిందోకాని ఒక రోజు రాత్రి ఆ వీధి లైటు వెలిగింది.

వెలుగుల్ని విరజిమ్మింది.

ఆ వెలుగులో వీధి వింతశోభల్ని సంతరించుకుంది గుడిసెలు కొత్త దుస్తులేసుకున్నాయి. గూనలు మం దహాసం చేస్తున్నాయి.

అల్లూరి సీతారామరాజు... గాంధీ సినిమా పోస్టర్లు మెరుస్తున్నాయి.

భగత్‌సింగ్‌కు వారసులం... దోపిడీ కొట్టాలకు నిప్పంటుకుంది. రాతలు గోడల మీద ప్రవహిస్తున్నా యి.

తుపాకీ తూటాలు దిగినట్లు అక్కడక్కడ పెచ్చు లూడి అక్షరాలు ఎగిరిపోయాయి.

ఇటుకల మీద గీతలు గాలిరాసిన చరిత్ర గీతాల్లా గున్నాయి.

లైటును చూసి పిల్లలు బిలబిల మంటూ పరుగెత్తు కొచ్చారు.

వాళ్ళ ఆనందానికి అవధుల్లేవు. లైటుస్తంభం చుట్టూ గంతులువేశారు. ఇసుక మీద చల్లుకున్నారు. గోలీలు ఆడారు. చెలిమి కుస్తీలు పట్టారు. బొమ్మల పుస్తకాలు చూశారు. అరటి, ఆవు చదివారు.

సారంగపాణి ఆరవ తరగతి చదువుతున్న అబ్బాయి తల్లి, తండ్రి కూలీనాలి చేసి కష్టపడి కొడుకును చదివిస్తున్నారు. గుడిసెలో గుడ్డి దీపంముందు చదివే వాడు సారంగపాణి ఇన్నాళ్ళు. పిల్లలందరు ఆడుకొని ఆడుకొని అలసిపోయి ఇండ్లకు వెళ్ళినా ఒక్కడు లైటు స్తంభం కింద కూర్చొని రాత్రి పొద్దుపోయేదాకా చదువుకున్నాడు. హోం వర్క్ లెక్కలు చేసుకున్నా డు.

పిల్లలకే కాదు పెద్దలకూ ఆ వీధి లైటును చూస్తుం టె ఉత్సాహంగా, ఆనందంగా ఉంది.

వీధిదీపంకు ఎదురుగా గుడిసెల్లో ఉండె రిక్షాలాగే వాళ్ళు.... రోజుకూలీ వాళ్ళు కొందరు ఉత్సాహంగా ఆ వెలుగులో కబాడీ ఆట ఆడారు.

గుడారం ముందు కూర్చుని సూరమ్మ ఇదంతా చూస్తున్నది. వీధి తొడుక్కున్న కొత్త ఉత్సాహాన్ని, చైతన్యాన్ని గమనిస్తున్నది. బాలయ్య ఎటో వెళ్ళి ఇంకా రాలేదు.

సైకిళ్ళు ఆ రోజురాత్రి సునాయాసంగా పరుగెడు తున్నాయి. అడుగులు ప్రమాదాల్ని తప్పించుకోగలు గుతున్నాయి.

దాదాపు అర్ధరాత్రి వేళ బాలయ్య గుడారానికి తిరిగి వచ్చాడు. తూలుతూ వచ్చాడు.

వీధి దీపాన్ని అతడు చూడలేకపోయాడు. కళ్ళ చికిలించి చూశాడు. లైటుస్తంభం గిరగిరాతిరుగుతోం ది.... వీధి సముద్రతరంగాల్లా కదులుతోంది.

అది తన నెలవేనా!

అది తన గుడారమేనా!

సూరమ్మ ఎదురుపడే దాకా అతడు నమ్మలేక పోయాడు....

ఇయ్యాల లైటు ఎలిగింది మావా.... సంబరంగా చెప్పింది సూరమ్మ.

వెలుగులేని ఓ నవ్వు.. గుడారంలోకి దూరాడు బాలయ్య.

అతని కళ్ళలో నిషా ఉంది. అతని కళ్ళలో రగిలే కోర్కె ఉంది. అతని కళ్ళకు సూరమ్మ ఆరోజు ఎంతో అందంగా ఉంది.

ఆమె ప్రతి కదలిక అతణ్ని రెచ్చగొడుతోంది. ఆర్తిగా ఆమెను దగ్గరికి తీసుకున్నాడు.

టార్చ్‌లైట్ వేసినట్లు వాళ్ళ మీద వీధిదీపం కాంతి పడుతోంది. సూరమ్మ సిగ్గుపడి దూరంగా జరిగింది.

"ఏంటె?......" కోపంగా చూశాడు.

గుడారంలో పడుతున్న వెలుగువంక చూపించింది.

మొహం చిట్లించి చూశాడు బాలయ్య. ఆ వెలుగు కు అడ్డంగా ఏం కట్టాలా అని చూశాడు.

ఒంటి మీది బనీను విప్పేసి గుడారం కంతకు అడ్డంగా పెక్కాడు.

ద్వారాన్ని సగమైనా మూయలేక పోతున్న గోనె పరదా కనిపించింది.

తాము కదిలితే చాలు గుడారం కదులుతున్నది. స్పష్టంగా అది బయటకు కనబడుతున్నది. బనీను కిందపడింది.

పరదా పక్కకు తొలగింది.

మొదటిసారిగా బాలయ్యకు తన గుడారం మీద కోపం వచ్చింది.

ఇన్నాళ్ళు ఆ ఇబ్బందులు అతనికి అర్ధం కాలేదు. వీధీదీపం వెలుగులో తవబతుకేమిటో అర్ధమవుతున్నది

బయట జనసంచారం లేదు
ఎక్కడో కుక్కల అరుపులు
దగ్గరగా గుండెచప్పుడు

మరోసారి భార్యను దగ్గరికి తీసుకోబోయాడు. ఆమె సిగ్గుతో ముడుచుకుపోయింది. గుడారం బయట పడుకొమ్మని భర్తను బతిమిలాడింది.

ఎంతకూ భార్య వినకపోయేసరికి విసుగుతో కోపంతో బయటికి వచ్చాడు బాలయ్య.

ఎదురుగా నవ్వుతూ వీధీదీపం కనిపించింది. తమ ఇబ్బందికి కారణం ఆ దీపమేకదూ అని మండిపడుతూ ఒక రాయి అందుకున్నాడు.

ఆ వీధి దీపంమీద విసరబోయాడు.

చప్పున అతని చేయి అందుకుంది సూరమ్మ.

మన కోసురం ఈది ఎల్తురును ఆర్పుతావా మావా? వొద్దు అంది.

భార్య వంక కొరకొర మూశాడు బాలయ్య, అది మన బతుకుల సీకటిగుమ్మరిత్తె సూస్తూ ఊరుకోనా? అన్నాడు.

మన బతుకుల సీకటికి కారణం మనవే మావా. ఆ ఈది లైటు కాదు....

సాల్లే నా మీన ఇట్టం లేదన్నాదూ... ఇన్ని మాటలెందుకు....

అట్టనకు మావా.... నాకు ఏడుపొస్తది.

మరేందె.... లైటునెందుకు కొట్టనియ్యవ్?

ఈ ఎలుగును ఆర్పొద్దు మావా.... ఈ ఎలుగే మన బతుక్కు ఎలుగు మావా..... నువ్వు తాగుడు మానెయ్యి..... ఈ ఎలుగు కింద శానాసేపు పనిసెయ్యి. నాలుగు పైసలు కూడ బెట్టి ఆ గుడిసెల పక్క మనమో గుడిసె ఏసుకుందాం మావా.

ఎట్టెట్టా!.....

అవును మావా.... నా మాట ఇనుకోమావా.... రేపు పిల్లా జెల్లా పుడ్తె ఈ గూట్లె ఎట్లుంటం సెప్పు. మనం కట్టపడి గుడిసె ఏసుకుందాం మావా....

జాలిగా.... దీనంగా వేడుకోలుగా తన కళ్ళలోకి మూస్తున్న భార్యవంక మూశాడు బాలయ్య.

అతని కళ్ళలోంచి నిషా పూర్తిగా దిగిపోయింది. అతని మెదడులో కొత్త జీవితం మొగ్గ తొడిగింది. అతని చేతిలోంచి రాయి జారి కిందపడింది.

ఆలోచిస్తూ గుడారం ముందు కూర్చున్నాడు' బాలయ్య.

వీధి దీపం వంక మూశాడు.

మౌనంగా మనసుతో మాట్లాడే ప్రవక్తలా వీధి దీపం వెలుగుతోంది.

ఆ వెలుగులో దూరంగా కనిపించే గుడిసెల వంక మూసాడు. అక్కడో కొత్త గుడిసె భూమిలోంచి మొక్క మొలకెత్తుతున్నట్లు మెల్లగా పైకి లేస్తున్నది.

వీధి దీపం రాక వలన ఆ రోజు వీధిలో వెల్లివిరిసిన ఉత్సాహాన్ని భర్తకు వివరించి చెప్పింది సూరమ్మ.

పిల్లల ఆటలు....అప్పటిదాకా వీధిదీపం వెలుగులో



## హక్కు

చెట్లలో ప్రాణం ఉందని నరకొద్దనమ
ప్రకృతి కందమని ఆకులు కొయ్యొద్దనమ
కొమ్మలు చెట్ల చేతులని విరవొద్దనమ
ఎందుకంటే
నాకు గుడిసె కావాలి.

—చెరబండరాజు

సారంగపాణి చదువు కోవడం. సునాయాసంగా జనం నడవడం గూర్చి చెప్పింది.

ఈది లైటు పోతె మళ్లా సీకటే కదా మావా. మళ్లా జనంకు కట్టాలే కదా. మన కోసురం జనాన్ని కట్ట పెట్టొద్దు మావా... అంది.

తాను చేయబోయిన తప్పేమిటో అర్ధమై సిగ్గుతో తలవంచుకున్నాడు బాలయ్య.

సూరమ్మ గదుమ పట్టుకొని అతని తలను ఎత్తింది. భార్య కళ్ళలో తన కళ్లు కలిపాడు బాలయ్య.

***** ***** *****

తాయారు తాపంతో, కోపంతో ఉడికిపోతున్నది.

వీధి దీపం వెలిగిన నాటినుంచి ఆమె నడిపే బిజినెస్ పడిపోయింది. ఆ వెలుగులో ఆమె ఇంటికి రావడానికి విటులు జంకుతున్నారు.

అద్దంముందు కూర్చొని కూర్చొని విసుగొచ్చి ఒక రోజు రాత్రి తాయారు వీధిలోకి తొంగి చూసింది. వీధీదీపం వెలుగులో జనం పల్నాటి వీర చరిత్ర బుర్ర కథ వింటున్నారు. అంత జనం ఆ వీధిలో జమకూడి ఒక్క చోట కూర్చోడం తాయారు ఇంతవరకు చూళ్లేదు.

***** ***** *****

సూరమ్మ ముంతలో దాచిన డబ్బులు లెక్క బెట్టింది. యాభైరూపాయల దాకా ఉన్నాయి.

బాలయ్య తాగుడు మానేసి వచ్చే డబ్బుల్ని సూరమ్మ చేతిలో పెడుతున్నాడు.

ఆర్డర్లు తెచ్చుకొని ఇప్పుడు వీధిదీపం వెలుగులో రాత్రి చాలా సేపటిదాకా చెప్పులు కుడుతున్నాడు.

సూరమ్మకు ఇప్పుడెంతో ఆనందంగా ఉంది. రోజు రోజుకు తాము కొత్త గుడిసెకు దగ్గరవుతున్నట్టుగా ఉంది.

కాని ఊహలు నిజమైతె అది జీవితం ఎలా అవుతుంది. అనుకున్నది జరిగితె అది సూరమ్మ, బాలయ్యల బతుకెలా అవుతుంది. వాళ్ళ బుక్క నోటికి అందే లోపల తన్నుకపోయే గద్దలెన్నో.... వాళ్ళ గూడు ముందు నిల్చుంది.

ఏంరా రాత్రి పూట కూడా పనిసేత్తున్నావ్? అది కుశల ప్రశ్నకాదు కూపే....

గరీబోళ్ళం బాంచెను— నాత్రి పగలు కట్టపడక పోతే ఎల్తాది.... యమకింకరున్ని మాసిన కొస ప్రాణంలా వణికిపోతూ అన్నాడు బాలయ్య.

నీ పోరి ఏదిరా కనబడ్తలేదు.

ఆ వివరాలు పోలీసు నర్సయ్యకు ఎందుకో తెలియదు. డ్యూటికి అనవసరమైన విషయాల మీదున్నంత శ్రద్ధ పోలీసు నర్సయ్యకు అవసరమైన విషయాల మీద లేదు.

భార్య పోలీసు నర్సయ్య కంటపడకూడదని బాలయ్య అనుకుంటె.... అతని గూడు అందుకు ఒప్పుకోలేదు.

కంగారుగా ముంత దాస్తున్న సూరమ్మ పోలీసు నర్సయ్య కంట పడింది.

అయితె పైసలు శాన్నే కూడ బెడ్తున్నరు.... పోరి నీళ్లు పోసుకున్నాదిరా?

ముంతలోని నీళ్లు వాడి మొహం మీద గుమ్మరించాలన్నంత కోపం వచ్చింది బాలయ్యకు. కాని పైకి కనిపించలేదాకోపం. అందుకే పోలీసు నర్సయ్య, ఊ మరి... నా మామూలేదిరా?.... అని అడిగాడు.

అవకాశం లేక కాని ఉంటె దోమల్నించి, ఈగల్నించి, చీమల్నించి కూడా మామూళ్లు పిండుకోగలడు పోలీసు నర్సయ్య.

మొన్ననే ఇచ్చిన గదా బాంచెను.

మొన్న ఇచ్చింది పగటిపూట పనికి.... ఇప్పుడు రాత్రి పూట కూడ పనిచేస్తానవ్ కాదుబే.... ఈ బజారు నీ అబ్బ జాగీరనుకున్నావ్?.....

'కాదు.... నీ అబ్బ జాగీరే'.... అన్లేదు బాలయ్య.

నీళ్లు మింగుతూ..... గులాంపోళ్లం..... జెర దయ సూడుండ్లి సార్.... అని వేడుకున్నాడు.

అమ్మమ్మ ఎంతమాట పోలీసువాళ్ళకు దయా అన్నట్లు నాలిక్కరచి.... తేతే ఇస్తావా నీ గుడారం ఇక్కణ్నుంచి పీకేయమంటావా? బూతులు పోలీసు నర్సయ్య ముఖ్యమైన క్వాలిఫికేషన్... అందులోకి దిగాడు. బెదిరించాడు.

జెర దయ సూడుండ్లి సార్.... గాడ గింత గుడిసె ఏసుకుంటానం.... ఇప్పుడు పైసలెల్లయి.....

ఎల్లయా? ఎట్లెల్లయిరా..... గుడారం కొయ్య మీద చేయి వేశాడు పోలీసు నర్సయ్య.

కూలగొట్ట కుండ్లి బాంచెను. నీ కాల్మొక్తా.... పోలీసు నర్సయ్యను బతిమిలాడి..... గుడారంలోకి వెళ్ళి ఐదు రూపాయలు తెచ్చి ఇవ్వబోయాడు బాలయ్య.

బిచ్చం ఇస్తున్నావ్ బే.... తేపో.... ఉరిమి చూస్తూ అన్నాడు పోలీసు నర్సయ్య.

ఇగలెవ్వు బాంచెను.

అబద్ధం ఆడ్తవ్ బే.... బాలయ్య మెడమీద చేయి వేశాడు.....

సూరమ్మ అది చూడలేక.... ఏడుస్తూ.

ఆయన్ని ఏమనకుండ్లి సార్.... మీ కాళ్లమొక్కుతా.... అంటూ ప్రాధేయపడింది.

మరి తేపో...... ఆ ముంత తేపో.....

ఈనకాచి నక్కల పాలు చేసినట్లయింది.

గుడిసెకోసం పైసా పైసా కూడబెట్టి ఆ రాక్షసుని చేతిలో పోయాలంటే సూరమ్మ గుండెలవిసిపోయాయి. అలా చేయకపోతే ఉన్న గుడారం పీకేస్తాడు. భర్తను కొడతాడు.

అది భరించలేకపోయింది.

ఇగో సార్.... ఇండ్ల మా రగుతం ఉన్నది. మీ ఇష్టం వచ్చినంత తాగుండ్లి సార్. అంటూ ముంతకు ముంత పోలీసు నర్సయ్య చేతిలో పెట్టింది సూరమ్మ ఏడుస్తూ.

ఇంటి ముందు నిల్చున్నారు. దారినబోయే ఆడపిల్లల్ని గేలి చేస్తాండ్లు. నడువుండ్లి స్టేషన్‌కు.

ఇద్దరి మెడలమీద చేయివేశాడు పోలీస్ నర్సయ్య.


అంతలో ఇళ్ళలోంచి వాళ్ళవాండ్లు బయటికొచ్చారు. వాళ్ళను చూసి మరికొంతమంది జనం ఇండ్లనుంచి బయటికొచ్చారు.

పరిస్థితి విషమిస్తున్నదని తెలిసి పోలీసు నర్సయ్య కుర్రాళ్ళను వొదిలేశాడు. మెల్లగా అక్కణ్నుంచి జారుకున్నాడు.

అప్పట్నించి పోలీసు నర్సయ్య మామూళ్ళు పడిపోయాయి. ఇదివరకటిలా ఆ మూల మీద నిల్చొని మామూళ్ళు గుంజుకోడానికి అతనికి వీలు లేకుండా పోయింది.

తానేం చేస్తున్నది వీధి దీపం వెలుగులో జనం చూస్తున్నట్టు భయపడుతున్నాడు.

వీధి దీపానికి భయపడుతున్నట్టుగా పోలీసు నర్సయ్య తన ఇద్దరు భార్యలకు భయపడలేదు. తనపై అధికారులకు భయపడలేదు. చట్టానికి భయపడలేదు. భయం అనే పదమే అతనికి గుర్తులేదు.




హ హ హో.... నవ్వుతూ ముంతను జేబులో గుమ్మరించుకోబోయాడు పోలీసు నర్సయ్య.

వీధి దీపం వెలుగులో అది చూసిన ఒక కుర్రాడు చూడ్రా కట్‌మల్‌గాడు ఏం చేస్తున్నాడో... అని మరో కుర్రాడిని పిలిచి చూపించాడు.

అది పోలీసు నర్సయ్యకు వినిపించి.... ముంతను వొదిలేసి.... ఎవడ్రా వాడు అంటూ కోపంగా ఆ కుర్రానివైపు వెళ్ళాడు.

కుర్రాడు బెదిరిపోకుండా అలాగే నిల్చున్నాడు.

పేదల కష్టాన్ని దోచుకోడానికి నీకు సిగ్గులేదూ? అన్నాడు ధైర్యంగా.

ఏమన్నావ్ బే.. ఎవడు దోచుకున్నడు బే. ఆవేశంతో ఊగిపోతూ మీది మీదికి వచ్చాడు.

"నువ్వు...." అన్నాడు ప్రక్కనున్న మరో కుర్రాడు.

గధే.... నేను దోచుకున్నాను?

ఆ.... మేం చూసినం....

అసలు మీరిక్కడ ఏం చేస్తాండ్లు బే.

మా ఇంటి ముందు మేం నిల్చున్నం.

వీధి దీపాన్ని చూసి భయపడుతున్నాడు.

వీధి దీపం జనం కన్నులా అతనికి కనబడుతున్నది.

వీధి దీపం జన చైతన్యంలా అతనికి కనబడుతున్నది.

రేషన్‌షాపు అయిలయ్యకు, గోదాము నాగిశెట్టికి ఆ భయమే పట్టుకున్నది.

***** ***** *****

వీధి దీపం వెలుగుతున్నప్పట్నించి గుడిసెల్లోని జనానికి కొంత ఇబ్బందిగానే ఉంది.

ముఖ్యంగా మరుగుదొడ్ల ఆవశ్యకతను వారు గుర్తించారు. ఇబ్బందులు జనాన్ని కలుపుతాయి.

బాధలు జనాన్ని ఏకం చేస్తాయి.

ఆ గుడిసెల్లో.... గుడెసెలను అనుకొని ఉన్న గూన ఇళ్ళలో ఇంతవరకు కులాలు, మతాలు కాపురమున్నాయి.

కాని ఈ ఇబ్బంది ఎదురైనప్పట్నించి అందరూ ఏకమయ్యారు. అధికారులను కలిసి తక్షణం తమ వీధి చివర మరుగుదొడ్లు నిర్మించాలని అర్జీ పెట్టుకున్నారు.

వాళ్ళ అవసరాన్ని వెంటనే గుర్తిస్తే ఆ అధికారులు అధికారులెలా అవుతారు. వాళ్ళ కుండాల్సిన మొదటి అర్హత 'చెవుడు' మాటేవిటి!.... అందుచేత అధికారులు జనం ఇబ్బందిని వినిపించుకోలేదు. అర్జీలను పట్టించుకోలేదు.

చూసి చూసి జనం సమ్మె చేయాలని నిర్ణయించారు. దుకాణాలను మూయించాలని.... వాహనాలను నిరోధించాలని నిర్ణయించారు.

మరుగుదొడ్లకోసం ఇలా కులాలు, మతాలు కలిసిపోవడం చూసి యంకెడి ఖంగుతిన్నాడు. జనంలో ఐకమత్యం పెరుగుతుందేమో.... జనం బాగుపడతారేమోనని బెంగ పెట్టుకున్నాడు.

వాహనాలను నిరోధిస్తే లారీల్లో వచ్చే బియ్యం రాళ్ళు.... సుద్దపొడిపట్టుబడతాయోమోనని కల్తీ వ్యాపారి నాగిశెట్టి హడలిపోతున్నాడు.

అందువలన తక్షణం వాళ్ళిద్దరు తాయారు ఇంట్లో మీటింగు పెట్టి ఆమె నాయకత్వంలో దేవతలు విష్ణుమూర్తిని దర్శించినట్లు పోలిక బాగులేకపోతే నాటకంలో విష్ణుమూర్తివేషధారి దగ్గరికి దేవతల వేషధారులు వచ్చినట్లు.... ఎంఎల్ఏ లోకనాథం గారిని దర్శించారు.

వాళ్ళను చూసి లోకనాథం దేశీయపు నవ్వు నవ్వి విదేశీ సరుకే అనిపించేంత మెత్తని కుర్చీల్లో కూర్చోబెట్టాడు.

అయ్యా లోకనాథంగారూ..... మమ్మల్ని మీరు ఆదుకుంటారు...... మా వ్యాపారాలు నిరాటంకంగా జరిపిస్తారనే కదా మిమ్మల్ని ఎన్నుకున్నాం. ఇప్పుడీ సమ్మె గొడవేంటి? నా లారీల్లోని కల్తీ సామగ్రిని జనం ఎక్కడ పసికడతారేమోనని హడలిపోతున్నాననుకోండి అన్నాడు నాగిశెట్టి—

అంతలో రేషన్‌షాపు అయిలయ్య.... డాక్టర్ వరదాచారి కూడా అక్కడికి వచ్చారు. పోలీసు నర్సయ్య వచ్చాడు.

తరచుగా పార్టీలు మార్చే లోకనాథంకు అప్పుడప్పుడు ఆ వీధిలోని ఇంటికి వచ్చిపోవడానికి తాయారు ఇంటికి వెళ్ళడానికి జనం ఆందోళన ఆటంకంగానే ఉంది.

అందుచేత లోకనాథంగారు ఏమన్నారు. అయ్యా మీరేం కంగారు పడొద్దు. మనమంతా ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాం. కూర్చోండి. అని అయిలయ్యను, వరదాచారినికూడా కూర్చోబెట్టారు.

అయ్యా వీధి చివర ఆ మరుగుదొడ్ల నిర్మాణం పనేదో చేయించండి. జనం సమ్మె విరమిస్తారు. మా లారీలు సాఫీగా నడుస్తాయి. అన్నాడు నాగిశెట్టి.

బాగుంది. అలా జనం కోరింది భయపడి చేశారంటే.... ఇప్పుడు మరుగుదొడ్లు నిర్మించమన్నారు. రేపు తాయారును తరిమేయమంటారు. నాగిశెట్టిని, ఆఫీసరు సింహాచలంను అరెస్టు చేయించమంటారు. కుంభకోణాల కుంభణారావును జెయిల్ చేయాలంటారు. ఇవన్నీ చేసే పనులేనా? ఇందుకేనా మనం లోకనాథంగారిని ఎంఎల్ఏగా ఎన్నుకుంది? పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీశాడు యంకెడి.

ఫలానా రాడీరాముడు సినిమా బ్లాక్ అండ్ వైటా, కలరా?
"బ్లాక్ అండ్ వైట్".
"కాదు"
"కలర్"
"అబ్బా...ఎలా చెప్పగలిగావురా".
—కె.వి.మధుసూదన్‌రావు
కాకినాడ

అవును అలా ఎన్నటికి కుదర్దు అన్నాడు అక్కడ చేరిన కుంభకారావు కూడా.

మరేం చేద్దాం? సమ్మెను ఆపు చేయించేదెట్లా?

అవును ఏం చేద్దాం?

నేనో సలహా చెబుతాను. అదొక్కటే ఉత్తమమైన మార్గంగా నాకు తోస్తున్నది. అన్నాడు యంకెడి.

కుతూహలంగా అందరూ అతనివంక చూశారు.

అసలీ సమ్మెకు.... మన ప్రస్తుత సమస్యలకు కారణం ఏమిటి?.... వీధిలైటు! అది వెలిగినప్పట్నించే కదా జనం మరుగుదొడ్లు అడుగుతున్నారు. అందు చేత ఆ వీధి లైటును ఆర్పేస్తే పోలా. చీకట్లో మునుపటిలా జనం అడ్డస్టు అయిపోతారు. మన పనులు మనం చక్కబెట్టుకోవచ్చు.

అందరూ చప్పట్లు చరిచారు. ఆ సలహా బాగుందని మెచ్చుకున్నారు. అలా చేయాల్సిందేనని ఏక గ్రీవంగా తీర్మానించారు.

అయ్యా ఎంఎల్ఏ లోకనాథంగారూ... ఆ వీధి లైటును ఆర్పించే ఏర్పాటేదో మీరే చూడాలి. అని విన్నవించుకున్నారు.

సరే మీరు నావాళ్ళు. నేను మీవాణ్ణి. మీ సలహా ప్రకారం ఈ రాత్రే ఆ వీధి లైటును ఆర్పేయిస్తాను. అని ఎంఎల్ఏ లోకనాథం హామీ ఇచ్చాడు.

ఆ తరువాత పోలీసు నర్సయ్యకు చేయవల్సింది చెప్పాడు. ఆ రాత్రి మామూలుగా వీధిలో గస్తీ తిరుగుతున్నాడు పోలీస్ నర్సయ్య.

***** ****** ******

అర్ధరాత్రి దాటింది—

వీధిలో జన సంచారం లేదు.....

వెలుగుతున్న వీధి దీపాన్ని సమీపించాడు పోలీసు నర్సయ్య—

అటు ఇటు చూసి ఒక రాయిని అందుకొని కవరులేని ఆ వీధి దీపం బల్బ్‌కు విసిరాడు.

అది బల్బ్‌కు తగల్లేదు—

మరో రాయి విసిరాడు

అదీ తగల్లేదు

ఇంకా దగ్గరికి వెళ్ళి ఈసారి శక్తినంతా కూడదీసుకొని రాయి విసిరాడు.

ఆ రాయి వీధి దీపాన్ని మోస్తున్న స్తంభానికి తాకి ఎగిరొచ్చి అతనికే తగిలింది.

అబ్బా... అని అరిచి కిందపడిపోయాడు.

వీధి దీపం చెక్కు చెదరకుండా వెలుగుతోంది. ○



# శుభం! శుభం! జన్మదినం

సెప్టెంబర్ 24 నుండి 30 లోపల పుట్టినరోజు జరుపుకున్న ప్రియపాఠకులకు ఉదయం నవతరం వారపత్రిక శుభాకాంక్షలందిస్తోంది.




పేరు: ఎస్.ప్రసాద్
పుట్టిన తేదీ: 24.9.89
ఊరు: హైదరాబాద్



పేరు: పి.గౌతమి
పుట్టినతేదీ: 25.9.89
ఊరు:రాజమండ్రి



పేరు:రమాకాంత్
పుట్టినతేదీ: 26.9.89
ఊరు: సికింద్రాబాద్




పేరు: పి.నాగరాజు
పుట్టినతేదీ: 27.9.89
ఊరు: జీగురుపాడు



పేరు: నోముల నర్సింగరావు
పుట్టినతేదీ: 28.9.89
ఊరు: మెదక్



పేరు: చీరాల జ్యోత్స్న
పుట్టిన తేదీ: 29.9.89
ఊరు: హైదరాబాద్



పేరు: ఎం.గణేష్
పుట్టినతేదీ: 30.9.89
ఊరు: ఆత్మకూరు

అక్టోబర్ 8 నుండి 14 లోపున పుట్టినరోజు జరుపుకునే ప్రియపాఠకులూ, మీ ఫోటోతోపాటు ఈ క్రింది కూపన్ పూర్తిచేసి పంపండి, ప్రచురిస్తాం.

**కూపన్**

పేరు: ____________
పుట్టినతేదీ: ____________
చిరునామా: ____________
సంతకం: ____________

